

సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 30 | జూలై | 2024 | పేజీలు : 8


## శాంతిభద్రత పరిరక్షణ ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలి



- డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించాలి
- సంఘటనా స్థలానికి వెంటనే చేరుకోవాలి
- పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి
- సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

2 లో



# నాడు జల కళ... నేడు వెలవెల

మరిపెడ,జూలై 29,మేజర్ న్యూస్(సూర్య): డోర్నకల్ నియోజకవర్గ వరప్రధాయిని ఆకేరు వాగు గత సంవత్సరం జూలై మాసంలోమరిపెడ మండల పరిధిలో భారీ వర్షాలు పడడంతో వరద ఉధృతి ఎక్కువ ఉండడంతో ఆకేరు వాగు నిండు కుండల ప్రవహించింది.గత

మిగతా 2లో..



# ప్రాణం పోయినా పార్టీ మారను



- కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా
- సోషల్ , యూట్యూబ్ ఛానల్‌లలో తనమీద అసత్య ప్రచారాలు చేస్తున్నాయని వాటిలో ఎంత మాత్రం నిజం లేదు
- ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకే అంకితం

2 లో

# న్యాయం కావాలంటూ టవర్ ఎక్కిన యువకుడు



2 లో



8 లో

## గడిచిన పదేళ్ల కాలంలో వరంగల్‌కు ఒక రూపాయి కేటాయించిన దాఖలాలు లేవు

- గత పాలకుల పరిపాలన వల్ల నాలాలు, చెరువులు, కుంటలు మునిగిపోతున్నాయి
- గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన జిఓ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- గతంలో కేటాయించిన నిధులలో 47 శాతం ఖర్చు చేయని పరిస్థితిలో నిధులు కేటాయించడం శుభ పరిణామం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బడ్జెట్ సమావేశంలో వరంగల్‌కు నిధులు కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలిపిన నాయిని రాజేందర్ రెడ్డి

## చక్రవర్తి ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడి మృతి

- ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు, బంధువులు
- విచారం వ్యక్తం చేసిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



5 లో

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

## వరంగల్ ఆర్టీసీ ఆర్ ఎండి.విజయ్ భాను



స్టేషన్ ఘనపూర్, జులై29,మేజర్ న్యూస్(సూర్య): ఆర్టీసీలో పని చేసే ప్రతి ఉద్యోగి విధిగా మొక్కలు నాటాలని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయ్ భాను అన్నారు.వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారంస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసినమొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతి ధిగా హాజరై మొక్కలు నాటారు.ఈసందర్భంగా ఆర్ఎం మాట్లాడు తూ వన మహోత్సవ కార్యక్రమంలోభాగంగా రాష్ట్రరవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు తమ పరిధిలోకి 9 బస్ డిపోలలోని ఖాళీ స్థలంలో 100 కు తక్కువ కాకుండా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా బస్టాండులలో మహిళ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో పాటు అదనంగా బస్సులు ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కారిస్తామని తెలిపారు.ప్రతి డిపోలో చిన్న చిన్న మరమ్మత్తులు చేయిస్తున్నామన్నారు. బస్టాండులోని స్థలం అన్యాక్రాంతం కాకుండా కాంప్లెక్సులు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం భానుకిరణ్ ,వరంగల్ 1 డిపో మేనేజర్ మోహన్ రావు,కంట్రోలర్ ఈ ఎస్ బాబు,ట్రాఫిక్ గైడ్ శివానందం, ఫీల్ అసిస్టెంట్ రాజు, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బోసు ఐలయ్య,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు జల కళ..
# నేడు వెలవెల

మొదటి పేజీ తరువాయి..

సంవత్సరం జూలై నెలలో అకేరు జల కళతో నిండి ఉంది.ఈ ఏడాది వరుణుడు మొకం చాటేయడంతో ఆకెరు వాగు నీళ్ళు లేక వెలవెల బోతుంది.రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది పోయిాన ఏడాది జూలై నెల సమయానికి వర్షాలు సమృద్ధిగా కురువడంతో కళకళలాడినా,ఈ ఏడాది మాత్రం వర్షాకాలం తుఫాన్ లతో గడిచిపోతుంది. రైతులకు అదునుకు వానలు పడక,వరినార్లు వేతకు వచ్చిన నాట లేని పరిస్థితి ఏర్పడింది.ఏది ఏమైనా ఈ సారి వర్షాభావ పరిస్థితి కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.ఎగువన వరదనీరు రాకపోవడంతో, నీళ్ళు లేక ఎడారిని తలపిస్తోంది.వరదలు ఆలస్యమైతే ఖరీఫ్ పై ఆశలు గల్లంతు అవుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# న్యాయం కావాలంటూ
# టవర్ ఎక్కిన యువకుడు

కాశిబుగ్గ జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య) : ఎస్సార్ నగర్ కాలనీ కి చెందిన మురళి తన భూమి విషయమై అన్యాయం జరిగిందని ఎనిమాముల సబ్ స్టేషన్ వద్ద ఉన్న టవర్ ఎక్కి సోమవారం ఆందోళన చేశాడు.వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సిఐ పులి రమేష్ మరియు స్థానిక నాయకుల హామీతో కిందికి దిగి రావడం జరిగింది.14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ చొరవతో వర్ధన్నపేట ఎమ్మెల్యే దృష్టికి ఫోన్ ద్వారా మాట్లాడించి తగిన న్యాయం చేపించే విధంగా కృషి చేస్తామని భరోసా కల్పించడం జరిగింది.స్థానిక ఏనుమాముల పోలీస్ స్టేషన్ కు పిలిపించి సీఐ రమేష్ తో కౌన్సిలింగ్ ఇప్పించి ధైర్యం నింపడం జరిగింది.యువకుడిని కిందికి దించే విధంగా కృషి చేసిన,14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ కు,స్థానిక సీఐ పులి రమేష్,ఎస్సై మరియు ఏఎస్ఐ లకు పోలీస్ సిబ్బంది వారికి,ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బందికి,యువకుడి కుటుంబ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ప్రాణం పోయినా పార్టీ మారను

పాలకుర్తి, జూలై 29, మేజర్ న్యూస్ : రాజకీయ పునర్జన్మ ఇచ్చిన పాలకుర్తి ప్రాంతాన్ని, మంత్రి పదవి ఇచ్చిన టిఆర్ఎస్ పార్టీని ప్రాణం ఉన్నంతవరకు వీడేప్రసక్తే లేదని మాజీ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు ,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్లతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అనేక సోషల్ మీడియా, ఇతర యూట్యూబ్ ఛానల్ లో తనమీద అసత్య ప్రచారాలు చేస్తున్నాయని వాటిలో ఎంత మాత్రమూ నిజం లేదని ప్రాణం ఉన్నంతవరకు టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని ,రాజకీయ పునర్జీవితాన్ని అందించిన పాలకుర్తి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఏ కష్టం వచ్చినా వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన తెలిపారు. మండలంలోనిబమ్మెర, మంచుప్పుల, పాలకుర్తి తదితర గ్రామాలలో ఇటీవల చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను వివిధ అనారోగ్య కారణాల చేత ఆసుపత్రి పాలైన కార్యకర్తల కుటుంబాలను ఆయన పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కేందుకు రోజుకో నాటకం ఆడుతున్నారని ఆయన దూయ్యబట్టారు. రానున్న కాలంలో కాంగ్రెస్



మోసపూరిత హామీల అమలు కోసం ప్రజల గొంతుకనై పోరాడుతానని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతిభద్రత పరిరక్షణ ద్యేయంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలి




సూర్య జిల్లా ప్రతినిధి, జులై29, మేజర్ న్యూస్ (సూర్య): శాంతిభద్రత పరిరక్షణ ద్యేయంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులకు సూచించారు.మహబూబాబాద్ జిల్లా పరిధి పోలీస్ అధికారులతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, గ్రేవ్ లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారం,ఎస్సి ఎస్టీ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, ఫోక్సో కేసుల పరిష్కారం, గుడుంబా, ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల,ఎన్ హెచ్ ఆర్ సి,ఎస్ హెచ్ ఆర్ సి మరియు సైబర్ క్రైమ్, షీ టీమ్స్, అంశాలపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని, నేర చేదన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని తెలిపారు. శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వెంటనే సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులకు సూచించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖాలు చేయాలనీ విచారణలో 'పారదర్శకత పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు డ్రగ్స్ డ్రైవ్స్ కూడా నిర్వహించాలి. పెట్రోలింగ్ వాహనాలతో సిబ్బంది నేరం జరిగిన వెంటనే స్పందించాలని సూచించారు. నేర చరిత్ర ఉన్న కేడిలు, డీసీలు, సస్పెక్ట్ షీట్లు ఉన్నవారి ఇళ్లను తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ లలో ఫంక్షనల్ వర్టికల్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి వారం కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి



పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 247 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. వాహనాలు కండిషన్ లో ఉంచుకోవాలని అన్నారు. వాహనాలు ఇన్స్పెక్షన్ నిర్వహించారు.భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పాందర్శకంగా విచారణ చేపట్టాలన్నారు.

గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, ముఖ్యంగా గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**తొర్రూరు ఎస్.హెచ్.ఓ కూచిపూడి జగదీష్**



తొర్రూరు జూలై 29 మేజర్ న్యూస్( సూర్య): మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్.ఓ) కూచిపూడి జగదీష్ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం బస్టాండ్ కూడలిలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ వాహనాలపై పెండింగ్లో ఉన్న చలానాలు క్లియర్ చేసుకోవాలని వాహనదారులకు సూచిస్తూ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడిపి ఇతరుల ప్రాణాల మీదికి తేవద్దని తను కూడా ప్రమాదాలను కొన్ని తెచ్చుకోవద్దని తమ కుటుంబ సభ్యులను శోక సంద్రంలో పడ వేయవద్దని వాహనదారులకు సూచించారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను త్వరగా ఆన్లైన్ కేంద్రాలలో చెల్లించుకోవాలని మరోసారి పెండింగ్ చలానాలు చెల్లించకుండా మా కంటపడితే సహించేది లేదని వాహనదారులకు అవకాశం కల్పించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలలో కానిస్టేబుల్ సాయి కృష్ణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డాక్టర్ కాళిప్రసాద్ ఔదార్యం



గీసుగొండ జులై 29 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని గంగదేవిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త సల్ల రమేష్ రేణుక దంపతుల కుమార్తె నాయన్సీ కి సర్జరీ నిమిత్తం వరంగల్ జిల్లాలోని గార్డియన్ ఆసుపత్రిలో చేర్పించిగా 22000/-వేల బిల్లు కావడంతో రమేష్ ఆర్థిక పరిస్థితి గమనించి కేవలం 3000/- వేల రూపాయలు మాత్రమే తీసుకుని వారి కుటుంబానికి అండగా నిలిచారు గార్డియన్ ఆసుపత్రికి అధినేత,బీజేపీ పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. పగడాల ఖాళీ ప్రసాద్. కార్యక్రమంలో గంగదేవిపల్లి గ్రామానికి చెందిన బూత్ అధ్యక్షుడు సల్ల రాజు,బీజేపీ గీసుగొండ మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్ పాల్గొని డాక్టర్ కాళీప్రసాద్ కు కృతజ్ఞత తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత



గీసుగొండ జులై 29 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల గీసుగొండ గ్రామానికి చెందిన ఎంసీపీఐయు నాయకులు కామ్రేడ్ కందికొండ కుమారస్వామి గుండెపోటుతో మృతి చెందారు.కాగా వారి కుటుంబ సభ్యులను గీసుగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి పరామర్శించి,వారికి 5000 రూపాయల ఆర్థికసహాయాన్ని అందజేశారు.

# రోడ్డుపై గుంతలు.. ప్రమాదానికి సంకేతాలు

## గుంతలమయంగా వరంగల్ - నర్సంపేట రోడ్డు

గీసుగొండ జులై 29 మేజర్ న్యూస్ (సూర్య): నిత్యం రద్దీగా ఉండే వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి ఎచ్.పి పెట్రోల్ బంక్ వద్ద కంకర తేలి,గుంతలుగా మారి ప్రమాదకరంగా ఏర్పడిందని ప్రయాణికులు, వాహనదారులు తెలిపారు. ధర్మారం నుండి జాన్ పాక మధ్యలో పలు చోట్ల రోడ్డు గుంతలమయంగా మారిందని,వర్షం పడిన నీరు రోడ్డుపై నీరు నిలిచి ఉండటంతో





ప్రమాదాలు జరుగుతున్నాయని,రోడ్డుపై సగం వరకు ఇసుక పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనాలు స్కిడ్ అవుతున్నాయని, ప్రమాదాలకు నిలయంగా మారిందని వాహనదారులు తెలిపారు.లారీలు అధిక లోడ్ తో ఇదే రోడ్డు పై ప్రయాణించడంతో రోడ్డుకు గుంతలు పడి ఎక్కువగా డ్యామేజ్ అవుతుందని అధికారులు స్పందించి రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలని ప్రయాణికులు,వాహనదారులు కోరుతున్నారు.

### చీదర మహేష్ జన్మ దిన సందర్భంగా

# సామాజిక కార్యక్రమాలు

**కార్యక్రమంలో పాల్గొన్నపూర్వ జిల్లా అధ్యక్షులు**

**డాక్టర్ కే .రాజేందర్ రెడ్డి**

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు నవీన్ ప్రధాన**

**కార్యదర్శి తమ్మి రమేష్**



తొర్రూరు జులై 29 మేజర్ న్యూస్ (సూర్య): లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ మాజీ కోశాధికారి, లయన్ చీదర మహేష్ జన్మదిన సందర్భంగా ,స్థానిక వేమన నగర్ లోని నిర్వాసితులకు 30 మందికి చీరల పంపిణీ చేయడం జరిగింది. జన్మదినాన్ని పురస్కరించుకొని అరపిరాల రోడ్డులో క్లబ్ అధ్యక్షులు నవీన్ కుమార్ అధ్యక్షతన, కేక్ కట్ చేయించి శాలువా గిఫ్ట్ తో సన్మానించ నైనది. తర్వాత 400 మందికిఅన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, సభ్యుల యొక్క జన్మదినము లేదా పెండ్లి రోజులలో అన్న ప్రసాద వితరణ గాని పర్యావరణాన్ని రక్షించడానికి మొక్కలు నాటడం అవసరార్థులకు సహాయం చేయడం మా లయన్ సభ్యుల యొక్క గొప్పదాతృత్వమని కొనియాడారు. వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకున్నారు. మరియొక పి డి జి టి. లక్ష్మీనరసింహారావు గారు మాట్లాడుతూ మహేష్ ప్రతి జన్మదినానికి తన వంతు సహాయంగా పేదలకు ఏదో ఒక సహాయం అందిస్తూ ప్రజల మన్ననలను పొందాడని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జెడ్ సి రేగూరు శ్రీదేవి డిస్టిక్ క్యాబినెట్ అడిషనల్ సెక్రటరీ లయన్ డాక్టర్ పి కిరణ్ కుమార్ డిస్టిక్ క్యాబినెట్ జోన్ సభ్యుడు లయన్ దామెర సరేష్ ప్రధాన కార్యదర్శి తమ్మి రమేష్ కోశాధికారి బోనగిరి శంకర్ సహాయ కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి మరియు సభ్యులు దారం కుమారస్వామి గోపారం చంద్రమౌళి చీదర నీలిమ మొదలగు వారు పాల్గొన్నారు.

# గిరిజన డిగ్రీ ప్రవేశాలలో స్పాట్ అడ్మిషన్లు



మరిపెడ,జూలై 29,మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాలలో మరిపెడ (ఆర్లగడ్డ తండా స్టేజి దగ్గర) డిగ్రీ ప్రథమ సంవత్సరంనందు బి.ఎస్సీ(బి.జెడ్.సి) ,బి.ఎస్సీ(ఎంపీ.సీ.ఎస్),బీ.కాం (కంప్యూటర్.అప్లికేషన్.) కోర్సులలో మిగిలిన ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నవి. ఇందుకోసం అర్హులైన ఇంటర్ ద్వితీయ సంవత్సరము పూర్తి చేసుకున్న విద్యార్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జలగం సతీష్ గౌడ్ తెలిపారు.వారు మాట్లాడుతు స్పాట్ అడ్మిషన్ కు హాజరయ్యే విద్యార్థులు వెంటనే వారి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు జిరాక్స్ సెట్లు,ఆధార్ కార్డ్, ఫోటోలు తమతో తీసుకొని రావలని పూర్తి వివరాలకు 9000251788 , 9948351138 నంబర్ లలో సంప్రదించాలని అన్నారు. పూర్తి అధ్యాపక బృందం ,ప్రత్యేక ప్రయోగశాల, లైబ్రరీలతో పాటుఅన్ని రకాల వసతులను ఉచితంగా అందించనున్నట్లు ఈ అవకాశాన్ని పేద, వెనుకబడిన,గిరిజన విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

# కాపాడండి బాబోయ్

**అడపదడప కుడుస్తున్న వర్షాలతోచిన్నాభిన్నమైన రోడ్లు: నక్క హరీష్**



నెల్లికుదురు జూలై 29మేజర్ న్యూస్(సూర్య) గత వారం రోజులుగా అడపాదడప గా కురుస్తున్న చినుకులకే దారులు చిన్నభిన్నమవుతున్నాయని గ్రామ యువకుడు నక్క హరీష్ వాపోతున్నారు.సోమవారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలోని యువకుడునక్క హరీష్ మాట్లాడుతూ తూర్పు చెరువుకట్టచివర నుండి శనిగ కుంట తండాకు వెళ్లే దారిచినుకు పడితే చిన్న భిన్నమై రాకపోకలకు తీవ్ర ఆటంకంగా ఏర్పడిందని అన్నారు.ఈ దారిగుండా వెళ్లే రైతులు,కూలీలు,తండా నుండిమేచరాజుపల్లి పాఠశాలకు వచ్చే విద్యార్థులు,ప్రజలు నిత్యవసరాలకు కూడా ఈ దారినే వాడుతున్నారని,పొలం పనుల నిమిత్తం వెళ్లేవారు,గొర్రెలు జీవాలు,డంపింగ్ యార్డ్ కు వెళ్లే వాహనాలుఈ దారినే ఉపయోగించాలని,ఈ దారితో ప్రతి ఒక్కరికి అవసరం ఉందనిఈ గ్రామం తండా ప్రజలకుఈ దారి తప్పనిసరి అనిఅలాంటి ఈ రోడ్డునిరుపయోగంగా తయారయ్యిందని అన్నారు.అధికారులు స్పందించిఈ దారికి మరమ్మతులు చేయాలనికోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



గీసుగొండ జులై 29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఆరేపల్లి హవేలీ గ్రామానికి చెందిన శెట్టిపల్లి రామారావు కుమారుడు హరీనాథ్, తండ్రి రాజేశ్వర్ రావు ఇటీవల చనిపోయిన సందర్భంగా బి.ఆర్.ఎస్.నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు , మండల ప్రధాన కార్యదర్శి చల్లా వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు పుండ్రు జైపాల్ రెడ్డి,బోడకుంట్ల ప్రకాష్,అంకితి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు సద్ది తిరుపతిరెడ్డి,ఏకాంబ కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

### ఆగస్టు3 తేదిన ధర్నాను విజయవంతం చేయండి





డోర్నకల్ జూలై 29: మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్రవి చారణ చేపట్టాలని కోరుతూ టీ.ఎస్ యుటిఎఫ్ జిల్లాశాఖ ఆగస్టు3న తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీ.ఎస్ యుటిఎఫ్ డోర్నకల్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్,శివప్రసాద్ డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు వచ్చిన దగ్గర నుండి కార్యాలయం మొత్తం అక్రమాల పుట్టగా మారిందన్నారు.వీటిపై పూర్తి స్థాయిలో విచారణ చేయించాలని కోరుతూ టీ.ఎస్ యుటిఎఫ్ జిల్లాశాఖ ఇచ్చిన పిలుపుమేరకు జరుగుతున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీ.ఎస్ యుటిఎఫ్ డోర్నకల్ మండలశాఖ పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో మండల కమిటీసభ్యులు సీనియర్ నాయకులు సోమనబోయిన శ్రీను,శంకర్ సాహెబ్ అలీ, కాసు మారెడ్డి మండల కమిటీ సభ్యులు రాములు, సీతరాములు,సీతరామారావు, లక్ష్మిప్రసాద్,బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9న ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలి



## తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

భూపాలపల్లి రూరల్ జూలై 29 మేజర్ న్యూస్ సూర్య: ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కాటారం కేంద్రంగా జరిగే బహిరంగ సభ ప్రచారంలో భాగంగా సోమవారం భూపాలపల్లి మండ లంలోని నందిగామ గ్రామంలో ఆగస్టు 9న అంతర్జాతీయ దినోత్సవంకు సం బంధించిన కరపత్రాలు ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఐక్యరాజ్యస మితి 1994 సంవత్సరం నుంచి 2014 వరకు రెండు దశాబ్దాల కాలంలో ఆదివాసులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాలకు సూచించినప్పటికీ అభివృద్ధి చేయకపోగా కనీసం ఆదివాసి దినోత్సవం సందర్భంగా సెలవు దినంగా ప్రకటించకపోవడం అత్యంత బాధాకరమని వారన్నారు, ఈ ప్రభుత్వానికైనా ఆదివాసుల పట్ల వారి సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఏమైనా ఉంటే ఆగస్టు 9న అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు . ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినప్పుడే ఆదివాసులలో ఉన్న ఉద్యోగులు, మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు స్వేచ్ఛగా దినోత్సవాన్ని జరుపుకోవడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డిటిడిఓ కార్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని , అటవీ పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తైనేని శంకర్, తై నేని.రవి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం.చిన్న రాజేందర్,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి గణేష్,తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు తైనేని శ్రీరామ్,సంఘం సభ్యులు బొడ్డు సదానందం, లక్ష్మయ్య కాల్వపల్లి మల్లయ్య,తైనేని నాగేష్ గుండ్ల నారాయణ, సంఘం చిలుకల రాజయ్య,గంజి.గట్టయ్య, తేనెని సుధాకర్, కోలకని.నర్శిమ్ములు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కస్తూర్బాలో సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి వేడుకలు

## బోనాలతో అలరించిన విద్యార్థినిలు

చెన్నారావుపేట జూలై 29 (సూర్య మేజర్ న్యూస్): కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సింగిరెడ్డి నారాయణరెడ్డి 93వ జయంతి, బోనాల పండుగ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నారాయణ రెడ్డి గురించి చిన్న సందేశాన్ని ఇచ్చారు.10వ తరగతి నుండి సుష్మ నారాయణ రెడ్డి గురించి ఉపన్యాసం, శ్రావ్య, సౌమ్యలు కవితలు చెప్పారు. అనంతరం బోనాలతో విద్యార్థినీలు పలువురిని అలరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు తేజస్విని, దేవిక, కమల, విద్యార్థినులు పాల్గొన్నారు.



# మాదిగ ఉపకులాల జర్నలిస్టులను ఏకం చేసి ఐకమత్యం కొరకు పాటుపడాలి

మహబూబాబాద్ టౌన్, జులై 29, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో గలమాదిగ సీనియర్ జర్నలిస్టులు ఆదివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహనీయుల స్ఫూర్తితోనే మానుకోట లో కూడా నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేయాలని నిశ్చయించుకున్నారు అందులో భాగంగానే ఎవరి దామాషా ప్రకారం వారు కులాలుగా ఏర్పడి సంఘాలను ఏర్పాటు చేసుకున్నట్లుగా తమ కుల సంఘం ఆధ్వర్యంలో కూడా త్వరలోనే జిల్లా కమిటీని ఏర్పాటు చేయనున్నారని మహబూబాబాద్ పట్టణ మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ వాటి ఉపకులాలజర్నా లిస్టులనుఏకం చేసి ఐకమత్యం కొరకు పాటుపడాలిని నూతనంగా ఏర్పాటయ్యే మాదిగ జర్నలిస్టుల జిల్లా కమిటీ తమ హక్కుల కోసం పోరాడుతూనేఆత్మగౌరవంగా మెదులుకోవాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలు మొదలుకొని దేశవ్యాప్తంగా ఉన్నఅన్ని కులాల వారికి సంఘాలు ఉన్నట్లు గానేమహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ వాటి ఉప కులాల మాదిగజర్నలిస్టు లకు కూడానూతనజిల్లా కమిటీఏర్పాటు చేసుకోవడానికిసిద్ధమవుతున్నారు జిల్లాలోని సుమారు 18 మండలాల్లో పనిచేస్తున్న మాదిగ జర్నలిస్టులు నూతన జిల్లా కమిటీపై దృష్టి సారించి సీనియర్ జర్నలిస్టుల పిలుపుమేరకు సభలు సమావేశాలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. మహనీయుల బాటలోనే మాదిగ జర్నలిస్టుల సంఘం కొనసాగుతుందని సంఘంలో పదవులు శాశ్వతం కాదు కానీ సంఘ భవిష్యత్తు కొరకు జర్నలిస్టులో సీనియార్టీని వయసును



గౌరవించిప్రజాస్వామ్య బద్ధంగానే మాదిగ జర్నలిస్టుల జిల్లా కమిటీ ఏర్పాటు అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాదిగ జర్నలిస్టులు కట్కూరి ప్రసాద్, మాదిగ, ధర్మారపు శ్రీను మాదిగ, గంగుల యాదగిరి బైండ్ల, కొత్తపల్లి కిషోర్ కుమార్ మాదిగ, ఇరుకుల్లా కిరణ్ కుమార్ మాదిగ, తప్పెట్ల రాజకుమార్ మాదిగ, విస్సంపల్లి సాయికుమార్ మాదిగ, చింతకుంట్ల ఏకాంబరం మాదిగ, వల్లందాస్ సుధీర్ కుమార్ బైండ్ల, జెల్లీ శ్రావణ్ కుమార్ మాదిగ, మాదాసు మహేష్ మాదిగ, గంగులసంజీవబైండ్ల, లేతాకుల గోపి తదితర మాదిగ వాటి ఉప కులాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

### ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించడం పట్ల హర్షం

### సీఎం డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు

### నడికూడ  మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు

పరకాల రూరల్ జూలై 29 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ కార్పొరేషన్ డెవలప్మెంట్ కు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నడి కూడ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య ఆధ్వర్యంలో నడి కూడ మండల కేంద్రంలో సంబరాలు జరుపుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క లకు ఎస్సీ సెల్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య





అతిథులుగా నడి కూడా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మలహాలు రావు బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని ఓ డి సి ఎం ఎస్ మాజీ అధ్యక్షులు గోల్కొండ సదానందం హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేదల ప్రభుత్వమని పేదల జీవితాలలో వెలుగులు నింపే ప్రభుత్వమని కొనియాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో  ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం,గౌరవ అధ్యక్షులు కొడపాక రాజయ్య, కోశాధికారి శనిగరపు లింగమూర్తి, ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్, బొట్ల ప్రేమ్ సాగర్, కార్యదర్శి బొల్లారం అనిల్ కుమార్,  యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమార్ స్వామి, యూత్ నాయకులు పాడీ వివేక్,రాష్ట్ర మల మహనాడు అదికార ప్రతినిధి నిరేటి రాములు నడికూడ గ్రామ మహిళ అధ్యక్షురాలు హరకోండ తారబాయి,  బొట్ల అనిల్, దుప్పటి ఐలయ్య, శనిగరం జోసెఫ్, శనిగర పోచయ్య, రాయములు, ఈర్ల సాంబయ్య, కుమార్, బిక్షపతి, మహిపాల్ ఓదేల్, దుప్పటి శ్రీకాంత్, నేరెళ్ల అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# చక్రవర్తి ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడి మృతి



చెన్నారావుపేట జూలై 29 (సూర్య మేజర్ న్యూస్): వైద్యుల నిర్లక్ష్యంతో గిరిజన బాలుడు మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట మండలంలోని బోడ మాణిక్యం తండాలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... మండలంలోని బోడ మాణిక్యం తండా గ్రామానికి చెందిన భూక్య మోహన్-ఉమ దంపతుల కుమారుడు జీవన్ (13)కు జ్వరం (డెంగ్యూ) రావడంతో హనుమకొండ బాలసముద్రంలోని చక్రవర్తి హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బాలుడు సోమవారం ఉదయం మృతి చెందాడు.  ప్లేట్లెట్స్ కౌంట్తక్కువగా ఉందంటూ వైద్యులు ఇంజక్షన్ వేశారని ఆ ఇంజక్షన్ వికటించి  బాలుడి మృతి చెందాడని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు. చక్రవర్తి హాస్పిటల్ ఎదుట సోమవారం బాలుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన నిర్వహించారు.విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ విచారం వ్యక్తం చేశారు. అనంతరం బాలుడి మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ మండల నాయకులు బాలుడి స్వగృహానికి చేరుకొని బాలుడి మృతదేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. బాలుడు జీవన్ తండ్రి భూక్య మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేస్తూ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నాడు. వారి వెంట జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



మంద యాకయ్య గౌడ్, మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, ఉమ్మడి ఎల్లాయగూడెం మాజీ ఎంపీటీసీ భూక్య రమాబాయి మైబు సింగ్ రాథోడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధు సూధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, నాయకులు బొంత శ్రీను, కుండె కుమారస్వామి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య నర్సు నాయక్, బాణోత్ రమేష్ నాయక్, భాస్కర్ నాయక్, శంకర్ నాయక్, నాయకులు మెంతుల రమేష్, శ్రీనివాస్ రెడ్డి, బాబు, భాషబోయిన బిక్షపతి, బాషబోయిన రమేష్, భూక్య సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




## బైక్ రైడర్ గడ్డం నాగవంశీకి ఘన సన్మానం

పరకాల రూరల్ జూలై 29 మేజర్ న్యూస్: నడి కూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన గడ్డం నాగ వంశీ లాడాక్, స్పీటి, వ్యాలీలో తన  సొంత యమహా ఎంటీ 15 బైక్ పై 30 రోజుల యాత్రలో ఉమ్లింగ్ లా ప్రపంచంలోనే అత్యున్నత మైన మోటారబుల్ పాస్, అమృతసర్ స్వర్ణాలయ సందర్శన,  మొరిరి సరస్సు, మరియు హన్లే ఖగోళ పరిశోధన కేంద్రం, వరకు 6700 కిలోమీటర్లకు పైగా బైక్ రైడ్ చేయడం జరిగింది  .ఈ అద్భుత యాత్రలో కిలోమీటర్లను కాకుండా భారతదేశంలోని విభిన్న సంస్కృతి అధ్యాత్మికత ప్రకృతి అందాలను అనుభవించిన యాత్రలో ఆశ్చర్యకరంగా మరచిపోలేని జ్ఞాపకాల తో తన సొంత గ్రామానికి వచ్చిన సందర్భంగా  సోమవారం తన స్వగ్రామం రాయపర్తి లో వారి తోటి చిన్ననాటి మిత్రులు కృతజ్ఞతలు తెలుపుతూ నాగవంశీ నీ ఘనంగా సన్మానించడం జరిగింది.



# చదువే మనిషిని ఉన్నతస్థానంలో నిలబెడుతుంది

## ఎమ్మెల్యే డా. బీ. మురళీ నాయక్

మహబూబాబాద్ ప్రతినిధి, జులై29,మేజర్ న్యూస్ (సూర్య): చదువే మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుంది అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బీ. మురళీ నాయక్ అన్నారు. ఇటీవలే విడుదలైన తెలంగాణ పాలిసెట్ (పాలిటెక్నిక్) ఫలితాల్లో స్టేట్ 5వ. ర్యాంకు సాధించిన విద్యార్థి ముత్యాల పార్థసారథిని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో చదువు మానవ మనుగడకు, గౌరవానికి ప్రతీక అని అన్నారు. మన మానుకోటనుండి స్టేట్ ర్యాంకులు రావడం మనందరికీ గర్వకారణమన్నారు. స్టేట్ ర్యాంకు సాధించిన పార్థసారథి విద్యార్థులకు స్ఫూర్తి అని అన్నారు. ఇలాంటి విద్యార్థులే ఉన్నత విద్యనభ్యసించి కొత్తకొత్త ఆవిష్కరణలతో దేశ భవిష్యత్తును మారుస్తారన్నారు. ఈపోటీ ప్రపంచంలో ప్రతి నిమిషం విలువైందని విద్యార్థులకు సూచించారు.ఏదేమైనా చదువుతోనే మన భవిష్యత్తుకు బంగారుబాట పడుతుందని ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా చదువుకోవాలని కాంక్షించారు. కాగా స్టేట్ 5వ ర్యాంకు సాధించిన ముత్యాల పార్థసారథి తల్లిదండ్రులు గీతావాణి, ప్రవీణ్ లు స్థానిక స్పెషల్ యూపీఎస్, గుండ్రాతి మడుగు పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు



నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా పార్థసారథిని రాష్ట్ర బీసీ నాయకులు శంతన్ రామరాజు, దళిత హిందూ పరిషత్ భాద్యులు గొర్రె చిట్టిబాబు, ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షులు కమ్మగాని కృష్ణమూర్తి, తెలంగాణ ఉద్యమ నాయకులు ధరమ్ సోత్ నారాయణ్ సింగ్, వర్థమాన సినీ సంగీత దర్శకులు చుక్క శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## హాజరైన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

పరకాల రూరల్ జూలై 29 మేజర్ న్యూస్: పరకాల మండలం పోచారం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల నందు పదోన్నతి మరియు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు రాంసింగ్ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎంపీడీవో ఆంజనేయులు హాజరయ్యారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని ఉపాధ్యాయుల ద్వారానే ఏదైనా మార్పు సాధ్యమని పేర్కొన్నారు. ఒక ఉపాధ్యాయులు బదిలీ పై వెళ్లిన సందర్భంలో విధ్యార్థులు ప్రేమ అభిమానం తో వీడ్కోలు ఇస్తారని ఇలాంటి వీడ్కోలు ఏ డిపార్టుమెంటులో దొరకదని కొనియాడారు. పాఠశాలలో 12 సంవత్సరాలు విశేష సేవలు అందించి పదోన్నతి పై పిఎస్





ప్రధా నోపాధ్యాయులుగా మాదన్నపేట పాఠశాలకు వెళ్లినటువంటి కామగోని రాంబాబు, ఆర్ గోవర్ధన్, అజ్మీరా రాజారాం , యార వీరయ్య ,పోశాల శ్రీలత మరియు ఆఫీస్ సబార్డినేటు ఉప్పు.జ్యోతి ని పూలమాలలు, శాలువాలు, మెమొంటోల ద్వారా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పరకాల మండల ఎంఈఓ రమాదేవి, మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలలో ఉంటారని విధ్యార్థులతో మమేకమై ఉండి చక్కని విద్యాబోధన చేస్తే జీవితంలో ఎప్పుడూ మరువబోరని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్అధికారినామాని.సాంబయ్య ,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సురేందర్, పాఠశాలఉపాధ్యాయులు .మోహన్, కె. మమత డి.మోహన్ , జి. సుదర్శన్, అనురాధ, మరియు సీఆర్పీలు గ్రామ మాజీ ఎంపీటీసీ కోరే. రమేష్ గ్రామ ప్రముఖులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్డిఎఫ్ రోల్లకల్ హైస్కూల్లో పేరెంట్స్ కమిటీ ఎన్నిక

పర్వతగిరి ( జూలై 29) సూర్య న్యూస్ ; పర్వతగిరి మండలంలోని ఆర్డిఎఫ్ రోళ్లకల్ హైస్కూల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి వారి నుండి పాఠశాల పేరెంట్స్ కమిటీని సోమవారం ఏర్పాటు చేశారు.ఈ యొక్క కమిటీకి కందికట్ల ప్రకాష్ చైర్మన్ గా,కట్ట శ్రీనివాస్ వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం





జరిగింది.ఆమడగాని రాజు యాదవ్ (వడ్లకొండ మాజీ సర్పంచ్) ముఖ్య సలహాదారుడుగా నియమితులైనారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాషబోయిన రాములు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ నిర్వహించాల్సిన బాధ్యతల గురించి వివరించడం జరిగింది. చైర్మన్ ప్రకాష్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ ఆమడగాని రాజు మరియు కమిటీ మెంబర్లు అందరూ పాఠశాల అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు సలహాలు సూచనలు ఇస్తూ మా వంతు బాధ్యత నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, బాలరాజ్ పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



గీసుగొండ జులై 29 మేజర్ న్యూస్ (సూర్య): మనుగొండ గ్రామానికి చెందిన కందికొండ సాయిలు, పాండవుల సమ్మక్క చనిపోయిన విషయం తెలుసుకోని వారి కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు బాలకిషోర్ రెడ్డి పంపిన 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు 5వేల చొప్పున అందచేశారు. కార్యక్రమంలో వీరగోని రాజ్ కుమార్ ,కొమ్ము శ్రీకాంత్, మాదాసి రాంబాబు, కందికొండ రాజు, తోట కమలాకర్,పరమేష్ ,క్రాంతి, ఉదయ్ తదీతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు పంపిణీ చేసిన తరుణ్ నాయక్



కేసముద్రం, జూలై 29, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ఆదాయపు పన్ను శాఖ కమీషనర్ లావుడ్య జీవన్ లాల్ జన్మదినం పురస్కరించుకొని ఆయన అభిమాని,జాతీయ క్రీడాకా రుడు వాంకుడోత్ తరుణ్ నాయక్ సోమవారం కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండాలోని విద్యార్థులకు సుమారు రూ.5 వేల విలువైన నోట్ బుక్స్,పలకలు,పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థుల నడుమ ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ జీవన్ లాల్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ జీవన్ లాల్ కు విద్యార్థులు సెల్ ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు తరుణ్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఎస్సీ కమ్యూనిటీ డిపార్ట్మెంట్ కన్వీనర్‌గా శరత్ బాబు



జఫర్ గడ్, జూలై 29 మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ పార్టీ ఎస్సీ కమ్యూనిటీ డిపార్ట్మెంట్ జనగాం జిల్లా కన్వీనర్ శరత్ బాబును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నాగరికరి ప్రీతం నియమించినట్లు జనగామ జిల్లా చైర్మన్ నల్ల శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన కన్వీనర్ శరత్ బాబు మాట్లాడుతూ తనను ఎస్సీ క సెల్ కమ్యూనిటీ డిపార్ట్మెంట్ జిల్లా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు ప్రీతం,కు నా నియామకానికి సహకరించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగాపురం ఇందిరా, జనగాం జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, జనగామ జిల్లా చైర్మన్ నల్ల శ్రీరాముడ ,స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి దబ్బేట రమేష్ నియామక సహకరించిన మండల పార్టీ అధ్యక్షులకు కార్యదర్శిలకు కాంగ్రెస్ కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# సేవ కార్యక్రమాలతో వచ్చే సంతృప్తి వెలకట్టలేనిది



## లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి

పాలకుర్తి, జూలై 29, మేజర్ న్యూస్: అవసరార్థులను ఆదుకునే సంస్థ లయన్స్ సంస్థ అని, అలాగే లైన్స్ సంస్థలు సభ్యులుగా చేరి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వలన వచ్చే సంతృప్తి వెలకట్టలేదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో క్లబ్ అధ్యక్షుడు వీరమనేని సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి 24 కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, తదుపరి నూతన కార్యవర్గ అధ్యక్షునిగా మాచర్ల పుల్లయ్య,కార్యదర్శి గా చిదురాల మహేందర్,కోశాధికారి గా పబ్బ సంతోష్ కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య మాట్లాడుతూ సమాజంలో ఉన్న పేదరికాన్ని రూపుమాపడానికి లయన్స్ సభ్యులు అందరూ చేయూతనివ్వాలని కోరారు. అనంతరం విశిష్ట అతిథులుగా పాల్గొన్న డాక్టర్ డి లవ కుమార్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనరసింహారావు లు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుచూ క్లబ్ జిల్లా సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉండాలని అన్నారు. జిల్లాలోనే లయన్స్ క్లబ్ పాలకుర్తి సీనియర్ క్లబ్ అని వారన్నారు.ఈ



కార్యక్రమంలో క్లబ్ జిల్లా కార్యదర్శి హబీబ్, రీజియన్ చైర్మన్ కల్వల భాస్కర్ రెడ్డి, జోన్ చైర్మన్ బజ్జూరి వేణుగోపాల్, ఎర్రబెల్లి రాఘవ రావు, మంద బుచ్చి రెడ్డి, పల్లెపాటి జైపాల్ రావు,రాపాక విజయ్, జోడు యాకన్న,వర్రె వెంకన్న, శీల చంద్రశేఖర్,పోగు శ్రీనివాస్,నంగునూరి రవీందర్, అల్లాడి వెంకన్న, చారగొండ్ల ప్రసాద్, నాగమళ్ళ సోమేశ్వర్,పన్నీరు సారంగపణి,గజ్జి సంతోష్ కుమార్,,రాపాక రమేష్,వీరమనేని వెంకటేశ్వర్ రావు, అబ్బాస్ అలీ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి

## మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి



జాఫర్ గడ్, జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య): సిపిఐ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజిరెడ్డి అన్నారు. సోమవారం ,మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మండల విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులని గెలిపించుకోవడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఆయన అన్నారు అందుకోసం ప్రణాళికలు తీసుకొని పార్టీని సంవస్తగతంగా బలోపేతం చేయడానికి స్థానిక సమస్యలపై దృష్టి పెట్టాల్సినా అవసరం ఉందని ఆయన తెలిపారు కేంద్రంలో మళ్ళీ అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చినా మోడీ ప్రభుత్వం రెండు రాష్ట్రాల కె అంకితమై దేశ ప్రజల బాగోగులను గంగలో కలిపిందని పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేవలం సంపన్నులకు ఆసరాగా ప్రభుత్వ రంగాన్ని గాలికి వదిలిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినా హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు నూతనంగా ఏర్పడినా ప్రభుత్వం కూడా గత నిజం పాలకుల మాదిరి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న రాష్ట్ర సమితి సభ్యురాలు పాతురి. సుగుణమ్మ మండల కార్యదర్శి జువారి.రమేష్, మండల గట్టుమల్లుతో సీనియర్ నాయకులు కూరపటి.చంద్రమౌళి పెండ్యాల సమ్మయ్య బుల్లె దూడయ్య మంద బుచ్చయ్య, జాఫర్ కలకోట ప్రభాకర్, ముసలైయ్య యాదగిరి అన్నెపు.అజయ్ తాడెం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



## నేడు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు

కమలాపూర్ జులై 29 మేజర్ న్యూస్ : కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు క్యాన్సర్ స్కీనింగ్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ తెలిపారు. 30 సంవత్సరాల పైబడిన వారికి ఈ క్యాంపు ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని కమలాపూర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుకు వచ్చేవారు వారి వెంట ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్ తీసుకురావాలన్నారు.

## వివాహాది శుభకార్యములకు

## తొర్రూర్ డిపో నుండి అద్దెకు ఆర్టీసీ బస్సులు

## డిపో మేనేజర్ పద్మావతి

తొర్రూరు జులై 29 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు డిపో పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్సులను వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు అద్దె ప్రతిపాదికన పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక్స్ మరియు సూపర్ లగ్జరీ బస్సులు అద్దెకి ఇవ్వబడునని తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు అద్దె ప్రతిపాదికన అన్ని రకాల బస్సులు ఇవ్వబడుచున్నవి అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. వివాహాది శుభకార్యములకు బస్సులు కావలసినవారు 9959226053, 70321 82456, 9989148206 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.



# ప్రజలు అనారోగ్యం భారిన పడకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు

తాడ్వాయి జూలై 29 మేజర్ న్యూస్ సూర్య: మండల ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తక్షణమే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో మండలంలో ఉన్న ప్రజలు విష జ్వరాలతో బాధపడుతూ దవాఖానకు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది.మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన బంధాల,లవ్వాల, కొండపర్తి,కాటపూర్ గ్రామాలలో డెంగ్యూ , మలేరియా జ్వరాలతో బాధపడుతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, డీఎంఎచ్వో, స్పందించి దోమల మందు పిచికారి, దోమతెరల పంపిణీ చేయాలని,మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలను అనారోగ్యం భారిన పడకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,మాజీ సర్పంచ్ దన్నూరి సంజీవయ్య,సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ధి రెడ్డి,రంగారబోయిన జగదీష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూషబోయిన రవి కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, మండల నాయకులు పిట్టల మహేందర్,చర్ప నేతాజీ, తదితరులు పాల్గొన్నారు.

# తాటి, ఈత మొక్కలను సంరక్షించాలి

## నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి

## తాటి, ఈత మొక్కలను నాటిన గౌడ కులస్తులు



చెన్నారావుపేట జూలై 29 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాపయ్య పేట గ్రామంలో ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ నర్సంపేట సిఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా తాటి, ఈత మొక్కలను నాటారు. నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాపయ్య పేట గౌడ సంఘం అధ్యక్షులు కత్తి స్వామి, మేడి సుధాకర్, మాజీ అధ్యక్షులు బండి రమేష్, బుర్ర సుదర్శన్ గౌడ్, మడూరి బుచ్చిరాములు గౌడ్, రామగొని రవి గౌడ్, పల్లె సతీష్ బాబు, మేడి సంతోష్ గౌడ్, పూజారి యాదగిరి గౌడ్, మేడి సాయిలు గౌడ్, గోపగాని నర్సయ్య గౌడ్, బుడిగె సుదర్శన్ గౌడ్, కోటగిరి నారాయణ గౌడ్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ లింగేశ్వర్, రామ్మూర్తి, సుధీర్, నాగరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకూరులో కొండ చిలువను అదుపులో తీసుకున్న ఫారెస్ట్ అధికారులు



వాజేడు జూలై 29 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెరుకూరు 163 జాతీయ రహదారి పక్కన ఫారెస్ట్ అధికారులు కొండచిలువను పట్టుకున్నారు. ఫారెస్ట్ అధికారులకు ఆ చుట్టుపక్కల ప్రాంతం వారు సమాచారం అందించడంతో స్నేక్స్ స్నాచర్ సహాయంతో కొండ చిలువను పట్టుకొని అడవిలో వదిలినట్టు ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ సాయి చరణ్ ఎఫ్ బి ఓ మడపవాసు ఎఫ్బి ఓ మనిషా స్నేక్ స్నాచర్ భార్గవ్ చౌదరి పాల్గొన్నారు.

## గడిచిన పదేళ్ల కాలంలో వరంగల్‌కు ఒక రూపాయి కేటాయించిన దాఖలాలు లేవు



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 29, మేజర్ న్యూస్ : గడిచిన పదేళ్ల కాలంలో ఎందరో నాయకులు వరంగల్ కు రావడం రాష్ట్రంలో అతి పెద్ద రెండో నగరం అని ప్రగల్బాలు పలికి పోయారే తప్ప ఏ రోజు కూడా ఒక్క రూపాయి కేటించిన దాఖలాలు లేవని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2024-25 బడ్జెట్ సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మున్సిపల్, సిటి, దేవాలయ, సమీకృత మార్కెట్, వైకుంఠ దామాల కు నిధులు కేటాయించడం పట్ల సభ ద్వారా ధన్యవాదాలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి




### మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను బడ్జెట్లో పెట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రభుత్వ వైఫల్యాల మీద పోరాటం చేయాలి

### బిజెపి బలోపేతానికి కృషి చేయాలి: తాళ్లపల్లి కుమారస్వామి

పరకాల, జూలై 29, మేజర్ న్యూస్: ప్రభుత్వ వైఫల్యాల మీద పోరాటం చేయాలని వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంటరీ కన్వీనర్ తాళ్లపల్లి కుమార స్వామి పాల్గొని వివిధ రాజకీయ అంశాలపై రాజకీయ తీర్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయమే తలమానికం, ప్రజలకు చేరువగా బీజేపీ పార్టీ పనిచేస్తుంది అని, స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని, 10 సంవత్సరాలలో గత కేసీఆర్ ప్రభుత్వం విఫలం అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మేనిఫెస్టో లో పెట్టిన అంశాలను బడ్జెట్ లో పెట్టలేదు. పరకాల పట్టణంలోని మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారీగా ఓట్ల శాతం పెరిగింది అని, అందరూ కలసి కట్టుగా పని చేస్తూ, ప్రభుత్వ వైఫల్యాల మీద పోరాటం చేస్తూ రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి,ప్రజల యొక్క నమ్మకాన్ని మనం చెరుకుంటే మనదే విజయం అని అన్నారు.రానున్న ఎన్నికల్లో వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, జడ్పీటిసి లను గెలిస్తే వచ్చే ఎన్నికలలో పునాది పడుతుంది అని, బీజేపీ కార్యకర్తలకు భరోసా కల్పిస్తుందని, ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు దేవునూరు మేఘనాథ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, పరకాల కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, జాతీయ కౌన్సిలర్ మేకల రాజు వీరు, పరకాల మండల అధ్యక్షుడు ముష్కు దేవేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, జంగిలి రాజేందర్రావు, పరకాల ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్త రాజభద్రయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, నాగారం మాజీ సర్పంచ్ మాచబోయిన బాబన్న, మాజీ కౌన్సిలర్లు దగ్గు విజేందర్రావు, మామిళ్ళపల్లి సారంగపాణి, బండి రవి, నాయకులు దంచనాల సత్యనారాయణ, మారేడుగొండ భాస్కరాచారి, మిడిదొడ్డి నరేష్, సంఘ పురుషోత్తం, బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వాజేడు 29 మేజర్ న్యూస్ సూర్య:ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొగత జలపాతం తన అందాలను వెదజల్లుతున్న దృశ్యమాలిక







